క్లుప్తంగా

పంట నమోదు చేసుకొంటేనే కొనుగోలు

వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్



పంట వివరాలు నమోదు చేస్తున్న వ్యవసాయ అధికారులు

ఆమనగల్లు: పత్తి సాగుచేసిన రైతులు.. పంట వివరాలను ఈ నెల 30లోగా ఏఈఓల వద్ద నమోదు చేసుకోవాలని, లేని పక్షంలో కొనుగోలు చేయమని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండల పరిధి మంగళపల్లి, సంకటోనిపల్లి గ్రామంలో శనివారం ఏఈఓ గాయత్రితో కలిసి పంట వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్ణీత తేదీ లోగా నమోదు చేసుకోవాలని, ఆ తరువాత చేయబోమని స్పష్టం చేశారు. సీసీఐ ద్వారా అక్టోబర్ రెండో వారం నుంచి పత్తి కొనుగోలు ప్రారంభిస్తామని, నమోదు చేసుకోని నేపథ్యంలో దిగుబడిని సీసీఐ కొనుగోలు చేయదని చెప్పారు.

పంచాయతీ సిబ్బందికి దసరా కానుక



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దాత

యాచారం: మంతన్‌గౌరెల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి మాజీ ఎంపీటీసీ దంపతులు కొర్ర జ్యోతి, అరవింద్‌నాయక్‌లు విజయదశమిని పురస్కరించుకొని శనివారం దుస్తులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు జంగయ్య, కిషన్ నాయక్, సీతారాం, లింగా, రమేష్ ఉన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



బీటీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: టీజీఎస్‌పీ(అక్టోపస్)మూడో బెటాలియన్ మెయిన్ గేట్ నుంచి నాగన్‌పల్లి రోడ్డు వరకు రూ.89.50 లక్షలతో నిర్మించనున్న బీటీరోడ్డు పనులు, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను శనివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్ పాషా, అడిషనల్ కమాండెంట్ శ్రీనివాస్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, స్థానిక కాంగ్రెస్ నాయకులు కప్పరి చందు, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోండి

ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్



ఆమనగల్లు: ఆసక్తి ఉన్నవారు మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఆమనగల్లు ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధి ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల్లో 17 మద్యం షాపులు ఉన్నాయని తెలిపారు. ఇందులో ఆమనగల్లు మండలంలోని షాప్ నం.98 ఎస్సీకి, కడ్తాల్ మండలం షాప్ నంబర్ 100 ఎస్సీకి, నం.101 గౌడ్స్‌కు, తలకొండపల్లి మండలం షాప్ నంబర్ 106గౌడ్ సామాజిక వర్గానికి కేటాయించామని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తుకు రూ.3 లక్షలు డీడీ లేదా, చలాన్, దాంతో పాటే కులధృవీకరణ పత్రం జతపరచాలని సూచించారు. ఒక్కరు ఎన్ని దుకాణాలకైనా చేసుకోవచ్చన్నారు. అర్జీలను జిల్లా పరిధి బండ్లగూడ ఎక్సైజ్ అకాడమీ స్టేట్ ఆఫ్ తెలంగాణ కార్యాలయం, లేదా నాంపల్లిలోని ఎక్సైజ్ ఆబ్కారీ భవన్‌లో ఈ నెల 26 నుంచి అక్టోబర్ 18 వరకు తీసుకోనున్నారని తెలిపారు. 23న లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.

20వ రోజుకు చేరిన దీక్ష

కడ్తాల్: పంట పొలాల మీదుగా 765 కేవీ హైటెన్షన్ లైన్ తీయడం సరైంది కాదని, వెంటనే అలైన్‌మెంట్ మార్చాలని రైతులు డిమాండ్ చేశారు. అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ బాధిత రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారానికి 20వ రోజుకు చేరుకుంది. దీక్షకు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్, మాజీ వైస్‌ఎంపీపీ ఆనంద్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రైతులు రాములు యాదవ్, రాజేందర్ యాదవ్, శివరామకృష్ణ, రమేశ్, శ్రీశైలం యాదవ్, వెంకటయ్య, గౌరటి కృష్ణ, చెన్నయ్య, వెంకటేశ్, పర్వతాలుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జలదారులు!

భారీ వర్షాలతో వాగులు, వంకలు పరుగులు తీస్తున్నాయి. జలప్రవాహం వంతెనలు, రహదారులను ముంచెత్తుతోంది. దీంతో అవి చెరువులను తలపిస్తున్నాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. లోతట్టు ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి.

- విస్తృతంగా వర్షాలు
- పొంగిపొర్లుతున్న వాగులు
- జలదిగ్బంధంలో రోడ్లు
- రాకపోకలు బంద్
- దెబ్బతిన్న రోడ్లు



ఇంజాపూర్ నుంచి తొర్రూర్ రోడ్డులో వాహనదారుల ఇబ్బంది

తుర్కయంజాల్: ఏకధాటి వర్షాలతో మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇంజాపూర్ నుంచి తొర్రూర్ రోడ్డులో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద వారం రోజులుగా మాసబ్ చెరువు నుంచి దిలావర్‌ఖాన్ చెరువుకు వచ్చే వరద నీరు రోడ్డుపై నుంచి ప్రవహిస్తోంది. ప్రవాహం కాస్త తగ్గినప్పటికీ.. రోడ్డు కోతకు గురైంది. భారీగా గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. కానీ ఇప్పట్లో ఈ మార్గంలో వాహనాల రాకపోకలు సాగే పరిస్థితులు కనిపించడం లేదు. వానలు, ప్రవాహం పూర్తిస్థాయిలో తగ్గి, మరమ్మతులు చేపడితే కానీ.. రాకపోకలు సాధ్యం అయ్యేటట్లు లేవు. అదే విధంగా కొహెడలోని వెంకట్‌రెడ్డి వాగు వద్ద లో లెవల్ కాజ్ వే ఉండటంతో అది చిన్న చిన్న వర్షాలకే దాటలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇక ఇటీవల వివాదానికి కారణమైన తొర్రూర్‌లోని ఎర్రకుంట చెరువు వద్ద కల్వర్టు మంజూరైనప్పటికీ, వివాదం నెలకొనడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో బ్రాహ్మణపల్లికి వెళ్లే వారు కష్టం మీద దాటాల్సిన దుస్థితి నెలకొంది.

సమన్వయ లోపం

ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ అధికారుల మధ్య సమన్వయ లోపమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది. మాసబ్ చెరువు నుంచి దిలావర్‌ఖాన్ చెరువుకు నీరు వెళ్లే వాగు.. ఇందుకు ప్రధాన తార్కాణంగా నిలుస్తోంది. సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మాసబ్ చెరువు నిండి అలుగు పారితే.. కనీసం 20 మీటర్ల వెడల్పుతో వాగు ఉంటే నీరు ప్రవహిస్తుందని అధికారుల అంచనా. కానీ ఇక్కడ నీరు వెళ్లడానికి రోడ్డు కింది నుంచి పైపులను వేసి, చేతులు దులుపుకొన్నారు. దీంతో భారీ వర్షం కురిస్తే ఈ మార్గంలో రాకపోకలు బంద్. ఇరు శాఖల అధికారులు రోడ్లు వేసే సమయంలోనే చెరువుల విస్తీర్ణం, భారీ వర్షాలు కురిస్తే వచ్చే వరదను ముందుగానే అంచనా వేస్తే ఇలాంటి పరిస్థితులు తలెత్తవని స్థానికులు అభిప్రాయం పడుతున్నారు.

జాగ్రత్త చర్యలు శూన్యం

మాసబ్ చెరువు నుంచి దిలావర్‌ఖాన్ చెరువుకు వెళ్లే వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మున్సిపల్ అధికారులు రోడ్డుకు అడ్డంగా బారికేడ్లను ఏర్పాటు చేసి మమ అనిపించారు. దీంతో కొందరు వాటిని తొలగించడంతో వాహనదారులు నీటిలోనే ప్రమాదకరంగా ముందుకు సాగుతున్నారు. ఈ నెల 26న రాత్రి 10 గంటలకు ముగ్గురు యువకులు కారులో



తొర్రూర్ నుంచి బ్రాహ్మణపల్లి రోడ్డులో ఎర్రకుంట వద్ద

రోడ్డు దాటడానికి ప్రయత్నించి, కారును వదిలి, అతి కష్టం మీద బయటకు వచ్చిన విషయం తెలిసిందే. గతంలో ఇద్దరు యువకులు స్కూటీపై ప్రయాణిస్తూ కొట్టుకు పోయి ప్రాణాలు కోల్పోయారు. అయినప్పటికీ.. అధికార యంత్రాంగం తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవటం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

నీటమునిగిన వంతెనలు

అబ్దుల్లాపూర్‌మెట్: కురుస్తున్న వర్షాలతో మండల పరిధి బాటసింగారం- మజీద్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్- లష్కర్‌గూడ, మజీద్‌పూర్- గుంతపల్లి గ్రామాల వంతెనలపై నుంచి వరద ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. ఉధృతి ఎక్కువగా ఉండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. అటు వైపు ఎవరూ వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, నిఘా పెట్టారు. అదే విధంగా పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం పరిధి గౌరెల్లి- ప్రతాపసింగారం, బాచారం- కొర్రెముల మధ్య ఉన్న వంతెనలపై నుంచి మూసీ పరుగులు తీస్తోంది. రాకపోకలకు అంతరాయం కలిగింది.



బాటసింగారం- మజీద్‌పూర్ వంతెనపై వరద ప్రవాహం

హైడ్రా దృష్టికి తీసుకెళ్లాం

చెరువులు నిండి, వాగులు విస్తృతంగా ప్రవహిస్తున్నాయి. జలఉధృతి అధికంగా ఉండటంతో రహదారులను ముంచెత్తుతూ పరుగులు తీస్తున్నాయి. ఏటా ఇదే పరిస్థితి ఎదురవుతోంది. శాశ్వత పరిష్కారం చూపాలని హైడ్రా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. రోడ్డు నిర్మాణ సమయంలో ఆర్‌అండ్‌బీ అధికారులు.. ఇరిగేషన్ శాఖ సాయం తీసుకోవాలి. అప్పుడే సమస్యకు పరిష్కారం.

– వంశీ, ఇరిగేషన్, ఏఈఈ, అబ్దుల్లాపూర్‌మెట్

బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు

భారీ వర్షాల కారణంగా ఇంజాపూర్- తొర్రూర్ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం. ఇప్పటికే రూ.3 కోట్ల అంచనా వ్యయంతో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లను పిలిచాం. నిధుల సమస్య కారణంగా కాంట్రాక్టర్ వర్క్ అగ్రిమెంట్ చేసుకోవడం లేదు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

– రమేష్, ఈఈ, ఆర్‌అండ్‌బీ

ఆదిబట్ల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం కమిషనర్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శ్రీమిత్ర ఎన్‌క్లేవ్‌లో రోడ్లు, భూగర్భ డ్రైనేజీలు, పార్కు స్థలాలు, ఖాళీ జాగలను పరిశీలించారు. రూ.2 కోట్ల టీయూఎఫ్‌ఐడీసీ నిధులతో వేసిన రోడ్డును ప్రారంభించారు. ఈసీ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. అనంతరం మమ్మురాజీగూడ, కొంగరకలాన్‌లో పర్యటించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, నాయకులు మహిపాల్, బాల్‌రాజ్‌గౌడ్, రాజు, మహిపాల్, నరేందర్ పాల్గొన్నారు.

చెరువు పరిశీలన

తుక్కుగూడ: పాలిక పరిధిలోని రావిర్యాల చెరువులోకి ఫులిందర్ వాగు నుంచి వరద ఉధృతంగా రావడంతో చెరువు నిండుకుండలాగా మారింది. అలుగు పారడంతో రైతుల పంటలు నీట మునిగాయి. దీంతో రైతులు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులు అలుగును పరిశీలించారు. రైతులు నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈఈ సురేశ్‌బాబు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ.వాణి, ఇరిగేషన్ ఏఈ గోవిందు, ఆర్‌అండ్‌బీ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



చెరువును పరిశీలిస్తున్న అధికారులు

పుర కార్యాలయాల్లో బతుకమ్మ సందడి



ఇబ్రహీంపట్నం: బతుకమ్మ సంబురాల్లో కమిషనర్ సత్యనారాయణరెడ్డి తదితరులు

ఇబ్రహీంపట్నం/తుర్కయంజాల్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ చిహ్నంగా నిలుస్తుందని కమిషనర్లు సత్యనారాయణరెడ్డి, కె.అమరేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యాలయాల్లో అధికారికంగా బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది తీరొక్క పూలతో పూలగోపురాలను పేర్చి, కార్యాలయాల ప్రాంగణంలో ప్రతిష్ఠించి, ఆడిపాడారు. అనంతరం నిమజ్జనం చేశారు.



తుర్కయంజాల్: బతుకమ్మతో ఉద్యోగులు, కమిషనర్ అమరేందర్ రెడ్డి తదితరులు

కొండా లక్ష్మణ్ సేవలు చిరస్మరణీయం



పహాడీషరీఫ్: నివాళులర్పిస్తున్న నాయకులు

పహాడీషరీఫ్: రాష్ట్ర చేనేత సహకార రంగానికి ఎంతో కృషి చేసిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీకి దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు మన్న రవికుమార్ అన్నారు. బాపూజీ జయంతి సందర్భంగా జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాం కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బీమనపల్లి వెంకటేశ్, కెంచె శ్రీకాంత్, ఒగ్గు శ్రీనివాస్, పాలాది శ్రీనివాస్, కంది భిక్షపతి, ఖడ్గం శ్రీహరి, గుర్రం నరేశ్, ఉప్కెమూరి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్: నివాళులర్పిస్తున్న కమిషనర్ సరస్వతి, అధికారులు

బడంగ్‌పేటలో..

బడంగ్‌పేట్: పోరాటయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని శనివారం బడంగ్‌పేటలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ పి.సరస్వతి, ఏఎంసీ జాన్ కృపాకర్, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఆర్వో వేణుగోపాల్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెల్లో 'స్థానిక' సందడి

స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి! పంచాయతీకి కేటాయించినప్పటికీ.. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో కొంత మార్పులు చేర్పులు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించనప్పటికీ.. పల్లెల్లో రాజకీయ వేడి రాజుకుంది. ఆశావహుల్లో హడావుడి మొదలయింది. రాజకీయ పార్టీల నేతలు అభ్యర్థుల వేట మొదలు పెట్టారు.

- రిజర్వేషన్లు ఖరారు!
- అధికారికంగా ప్రకటించని అధికారులు
- ఆశనిరాశలో ఆశావహులు
- అభ్యర్థుల వేటలో పార్టీలు
- వేడెక్కిన రాయకీయం



ఇబ్రహీంపట్నం/మంచాల: మంచాల మండల పరిధి 23 గ్రామ పంచాయతీలు, 13 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వాటికి రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఆగాపల్లి (ఎస్సీ)జనరల్, ఆంబోత్ తండా (బీసీ) జనరల్, ఆరుట్ల(ఎస్టీ) మహిళ, ఆస్మత్‌పూర్(బీసీ) మహిళ. బండలేమూర్ (ఎస్టీ)జనరల్. బోడకొండ(జనరల్). చీదేడ్(బీసీ)మహిళ. చెన్నారెడ్డి గూడ(బీసీ) జనరల్. చిత్తాపూర్(బీసీ) మహిళ. దాద్‌పల్లి(ఎస్టీ)మహిళ. జాపాల(ఎస్సీ) జనరల్. కాగజ్‌ఘట్(బీసీ) జనరల్. కొర్రవాణితండా(జనరల్)మహిళ. రంగాపూర్(ఎస్టీ) జనరల్. సత్తితండా(జనరల్) మహిళ. తాళ్లపల్లిగూడ(ఎస్సీ)మహిళ. తిప్పాయి గూడ(బీసీ)మహిళ. ఎల్లమ్మ తండా(జనరల్). పటేల్ చెరువు తండా(ఎస్టీ) మహిళ. లింగంపల్లి(బీసీ) జనరల్. లోయపల్లి(ఎస్టీ)జనరల్. నోముల(బీసీ) జనరల్. మంచాల(ఎస్సీ) మహిళగా సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్ అయినట్లు సమాచారం.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ..

ఎంపీటీసీ స్థానాలకు ఆరుట్ల(ఎస్సీ) జనరల్. ఆరుట్ల-2(ఓసీ)మహిళ. బండలేమూర్(ఎస్టీ) మ. చెన్నారెడ్డి గూడ(బీసీ) జ. తాళ్లపల్లిగూడ (బీసీ)జ. మంచాల(ఎస్సీ) మ. లింగంపల్లి(బీసీ) మ. ఆగాపల్లి(బీసీ)జ. జాపాల(బీసీ) మ. దాద్‌పల్లి(ఎస్టీ) జ. బోడకొండ(జనరల్), లోయపల్లి(ఎస్టీ) జ. ఆంబోత్‌తండా(జనరల్) రిజర్వేషన్ కేటాయించినట్లు తెలిసింది. జెడ్పీటీసీకి (ఎస్టీ) జనరల్.

యాచారం మండలంలో..

యాచారం: మండల పరిధి 24 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. తక్కళ్లపల్లి తండా(ఎస్టీ-జనరల్). కేసీతండా(ఎస్టీ-జ). మంతన్‌గౌరెల్లి(జనరల్). అయ్యవారిగూడ(బీసీ-మ). నల్లవెల్లి(ఎస్టీ-మ). కుర్మిద్ద(బీసీ-మ). నందివనపర్తి(ఎస్సీ-జ). తక్కళ్లపల్లి(జ). కొత్తపల్లి(ఎస్సీ-మ). మాల్(బీసీ-జ). మేడిపల్లి(ఎస్సీ-మ). గునుగల్(బీసీ-జ). నస్దిక్‌సింగారం(ఎస్సీ-జ). యాచారం(ఎస్సీ-మ). చింతపట్ల(ఎస్సీ-జ). తాడిపర్తి(బీసీ-మ). మొండిగౌరెల్లి(జనరల్-మ), చింతుల్ల(బీసీ-జ), ధర్మన్నగూడెం(బీసీ-జ). గడ్డమల్లయ్యగూడెం(జనరల్), చౌదర్‌పల్లి(బీసీ-మ). మల్కీజ్‌గూడ(జనరల్), నానక్‌నగర్(జనరల్-మ). తమ్మలోనిగూడ(బీసీ-జ)గా కేటాయించారు.

ఎంపీటీసీ..

మంతన్‌గౌరెల్లి(జనరల్). చింతపట్ల(బీసీ-జ). మేడిపల్లి(బీసీ-జ). తాడిపర్తి(బీసీ-మ). చింతుల్ల(బీసీ-జ). మల్కీజ్‌గూడ(జనరల్), నల్లవెల్లి(జనరల్-మ). చౌదర్‌పల్లి(బీసీ-మ). గునుగల్(ఎస్సీ-మ). కొత్తపల్లి(ఎస్టీ- జ). కుర్మిద్ద(బీసీ-మ). మాల్(ఎస్సీ-జ). నందివనపర్తి(ఎస్సీ-జ). యాచారం(ఎస్సీ-మ)గా రిజర్వేషన్లు కల్పించారు.

ఇబ్రహీంపట్నం మండలంలో..

పంచాయతీ రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. చర్లపటేల్‌గూడ(బీసీ-జ). దండుమైలారం(జనరల్), ఎలిమినేడు(ఎస్సీ-మహిళ). కప్పపహాడ్(ఎస్సీ-జ). కర్ణగూడ(జనరల్-మ). ముకునూర్(బీసీ-జ). నాగన్‌పల్లి(బీసీ-జ), నెర్రపల్లి(జనరల్-మ). పోచారం(ఎస్సీ-జ). పొల్కంపల్లి(బీసీ-మ). రాయపోల్(బీసీ-మ). తుర్కగూడ(జనరల్), తులేకలాన్(బీసీ-మ). ఉప్పరిగూడ(ఎస్సీ-మ) లకు కేటాయించారు.

ఎంపీటీసీలు..

ఎల్మినేడు(ఎస్సీ-మహిళ). పోచారం(బీసీ-మ). చర్లపటేల్‌గూడ(బీసీ-మ). కప్పపహాడ్(ఎస్సీ-జ). తులేకలాన్(బీసీ-జ). పొల్కంపల్లి(జనరల్). రాయపోల్-1 (జనరల్-మ). రాయపోల్-2 (ఎస్సీ-జ). దండుమైలారం-1(జనరల్). దండుమైలారం- 2(బీసీ-మ)లకు రిజర్వేషన్లు చేసినట్లు సమాచారం.

చట్టబద్ధంగానే ముందుకెళ్తాం

మంచాల: స్థానిక ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్లు చట్టబద్ధంగానే అమలు చేస్తామని ఎంపీడీఓ బాలశంకర్ అన్నారు. శనివారం మండల కార్యాలయంలో మహిళా వార్డు సభ్యుల రిజర్వేషన్ల ఖరారు విషయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకు సాగుతామని తెలిపారు. ఎన్నికల నియమావళి అనుసరించి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఎంపీఓ ఉమారాణి, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ బాలశంకర్

మహాలక్ష్మిగా అమ్మవారు



ఆమనగల్లు: లలితాదేవిగా



యాచారం: మహాలక్ష్మిగా జ్ఞాన సరస్వతి

భక్తి శ్రద్ధలతో దేవీ నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆరో రోజు శనివారం అమ్మవారు లలితాదేవి, జ్ఞాన సర్వసతి, మహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయాలు, మండపాల్లో కొలువైన దేవతా మూర్తికి నిర్వాహకులు వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ విశేషపూజలు, హోమం, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేస్తున్నారు.

–సాక్షి, నెట్‌వర్క్



కడ్తాల్: మైసిగండిలో మహాలక్ష్మిదేవిగా అన్నపూర్ణేశ్వరి



ఇబ్రహీంపట్నం: లలితా త్రిపుర సుందరిగా రాజరాజేశ్వరి..



ఆమనగల్లు: అమ్మవారి పూజలలో భక్తజనం



తుర్కయంజాల్: ఇంజాపూర్‌లో దుర్గామాత సన్నిధిలో..



ఆమనగల్లు: హోమం నిర్వహిస్తున్న భక్తులు



కడ్తాల్: మైసిగండిలో..